ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 12 డిసెంబరు , 2025 | పేజీలు : 06

## పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలంలోని 19 గ్రామ పంచాయితీలకు గురువారం జరిగిన సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల పోలింగ్ 85.4 శాతం నమెదు అయ్యింది. మండలంలో మొత్తం 23,922 ఉండగా అందులో పురుషులు 10,276 మంది, స్త్రీలు 10,144 మందితో మొత్తం 20,420 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 85.4శాతం పోలిం గ్ నమోదు అయ్యింది. మండలంలోని బంగారిగడ్డ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులతో మండలంలో జరుగుతున్నపోలింగ్ సరళిని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలుసుకున్నారు.



# సూర్యాపేట జిల్లాలో 89.69 శాతం పోలింగ్

### ముగిసిన తొలివిడత పంచాయతీ ఎన్నికలు

**ప్రజాపక్షం/సూర్యాపేట** : సూర్యాపేట జిల్లాలో తొలి విడుత ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం జిల్లాలో 23 మండలాలు ఉండగా తొలి విడత 8 మండలాల్లో అధికారులు ఎన్నికలు నిర్వహించారు. వీటిలో తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, నాగారం, తిరుమలగిరి, నూతనకల్, మద్దిరాల, ఆత్మకూర్(ఎస్), సూర్యాపేట రూరల్ మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 159 గ్రామ పంచాయితీలకు సర్పంచ్, 1442 వార్డులకు ఎన్నికలు జరుగాల్సి ఉండగా 7 గ్రామ పంచాయితీలకు సర్పంచ్‌లు, 198 వార్డులకు వార్డుసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగతా 152 గ్రామ సర్పంచ్, 1244 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా మధ్యాహ్నం 1 గంట వరకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలో ఉన్న వారందరికి టోకెన్ సిస్టమ్ ద్వారా ఓటును వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తుంగతుర్తిలో తన ఓటు హక్కును వినియోగించుకోగా, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అతని సతీమణి లావణ్యలు సూర్యాపేట మండలంలోని తన స్వగ్రామమైన బాలెంలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారులు ఆయా గ్రామ పంచాయితీల్లో ఓట్ల లెక్కింపును మొదలుపెట్టారు. ముందు వార్డుల వారీగా ఓట్లను లెక్కించి గెలుపొందిన అభ్యర్థులను అధికారులు ప్రకటించగా అనంతరం



సర్పంచ్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు కొనసాగించారు. చిన్న గ్రామ పంచాయితీలలో ఫలితాలు మధ్యాహ్నం 3 గంటల వరకు వెలువడగా మేజర్ గ్రామ పంచాయితీల్లో ఓట్ల లెక్కింపు రాత్రి పొద్దుపోయేంత వరకు కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పి కె నరసింహాలు ఎన్నికలు జరిగిన ఆయా గ్రామ పంచాయితీలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌లు భారీ బందోబస్తును నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిఘా కెమెరాల మధ్య ఎప్పటికప్పుడు పరిస్థితులను మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షించారు.

**సూర్యాపేట జిల్లాలో 89.69 శాతం పోలింగ్**

తొలి విడత జరిగిన 8 మండలాల పరిధిలో 89.69 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా పంచాయితీ అధికారి అధికారికంగా వెల్లడించారు. మొత్తం 2,29,227 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,13,812, మహిళలు 1,15,410, ఇతరులు ఐదుగురు ఉండగా ఇందులో 1, 02,631 మంది పురుషులు, 1,02,948 మంది మహిళలు, నలుగురు ఇతరులు, మొత్తం 2,05,583 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల వారీగా పరిశీలిస్తే ఆత్మకూర్(ఎస్)లో 89.11శాతం, సూర్యాపేట రూరల్ 90.30 శాతం, జాజిరెడ్డిగూడెం (అర్వపల్లి) 90.72శాతం, మద్దిరాల 89.75 శాతం, నా గారం 89. 17 శాతం, నూతనకల్ 90.87, తిరుమలగిరి 91. 05 శాతం, తుంగతుర్తి 86.91శాతం పోలింగ్ నమోదైంది.





## 14 మండలాల్లో 90.53శాతం పోలింగ్

### రాత్రి వరకూ కొనసాగిన సర్పంచ్ ఓట్ల కౌంటింగ్

**ప్రజాపక్షం/నల్లగొండ:** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా సాగింది. జిల్లాలోని నల్లగొండ, చండూరు డివిజన్ లోని 14 మండలలో ఎన్నికలు జరిగినవి. రెండు డివిజన్‌లో 90.53శాతం పోలింగ్ జరిగింది ఎన్నికల సరళిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1.00 గంట వరకు ముగుసింది. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి చేపట్టిన ఓట్ల లెక్కింపు రాత్రి వరకు సాగింది.చండూరులో 91.67శాతం, చిట్యాల 91.93, గట్టుప్పల్71.78, కనగల్90.33కట్టంగూరు 91.04కేతేపల్లి89.19మర్రిగూడ90.60మును గోడు91.23నకిరేకల్89.97 నల్లగొండ 90. 37,, నాంపల్లి91.16, నార్కెట్ పల్లి 89.12,శాలిగౌరారం 89.73తిప్పర్తి మండలాలలో90.46శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది.







## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** చింతలపాలెం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం (ఎంఆర్సి) నందు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను అధికారులు ప్రారంభించారు. ఇట్టి ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఎంపిడిఓ వి రామచంద్రరావు పరిశీలించి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని మండలంలో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులంతా ఉపయోగించుకోవాలని కోరారు. ఇట్టి కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈనెల 10, 12, 13, 15 పోస్టల్ బ్యాలెట్లు జారీ చేస్తారని అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నాగేశ్వరరావు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**ప్రజాపక్షం/పాలకవీడు:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, ప్రజలను మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ల గెలుపుకై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు నిరంతరం పని చేసి బారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపి రఘువీర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## నేడు సర్పంచ్‌లకు అవగాహన సమావేశం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించుటకు సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి రామచంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల విద్యావనురల కేంద్రం (ఎంఆర్‌సి) నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగు అవగాహన సమావేశానికి గ్రామ పంచాయితీలలో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులందరూ తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

## రాఘవాపురంలో ప్రచారం జోరు

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని రాఘవాపురం గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన రెండు పార్టీల అభ్యర్థులు ప్రచారం జోరందుకుంది. సిపిఎం పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్ది మంజుల భాస్కర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేస్తున్నారని మంజుల భాస్కర్ రెడ్డి చెప్పారు. గ్రామంలో నేటికి పరిష్కారం కానీ పనులన్నింటిని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధి దీపాలు, పూర్వపు డొంక బాటలన్ని రోడ్లు వేయడం వేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ గుండాల గంగులు, సిపిఎం నాయకులు మట్టిపెల్లి సైదులు, పోతయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజల్లోనే ఉంటా

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** గత సర్పంచ్ ఎన్నికల్లో తాను గెలిచినా అప్పటి అధికార పార్టీ నాయకులు ప్రజా తీర్పు అపహాస్యం చేస్తూ ఒక్క ఓటుతో గెలిచినట్లు ప్రకటించుకున్నారని సంస్థాన్ నారాయణపురం ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన ఆరు సంవత్సరాలగా నిత్యం ప్రజలతోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో ప్రజాసేవ చేయడానికి తిరిగి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గ్రామ ప్రజలు ఈసారి తనకు అవకాశం కల్పిస్తే మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ



సమావేశంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, కోన్ రెడ్డి నరసింహ, సిపిఐ శాఖ సెక్రెటరీ పల్లె మల్లారెడ్డి, వివిధ వార్డులకు మిత్రపక్షల తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

**మిత్ర పక్షాల అభ్యర్థిని గెలిపించండి...**

సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగం వారి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థి పల్లె సరళ శేఖర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 7న ఖమ్మంలో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమి నిర్వహించిన 30వ జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌లో పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటి బంగారు, వెండి పతకాలను సాధించినట్లు నటుడు సుమన్ చేతుల మీదుగా సన్మానం పొందినట్లు ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ తెలిపారు. గురువారం ప్రతిభ చాటిన విద్యార్థులు ఆర్.షణ్ముఖి, డి.వీణ, కె.ముకుందలక్ష్మి, ఎం.విష్ణువర్ధన్‌నాయక్, కె.శివసాయి, పి.స్నిగ్ధ, సాత్విక్, మోక్ష, లాస్య, భార్గవ్, షాహిద్, విశ్వనాధరెడ్డి, గణేష్, ధనుష్, సుజయ్‌లను ఆయన పాఠశాలలో అభినందించి మాట్లాడారు. మార్షల్ ఆర్ట్స్ విద్యలో ఇంకా మెళకువలు నేర్చుకోని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెకె.జన్సీజయరాజన్,హెచ్ఎం సుజయ్‌కుమార్, కరాటే మాస్టర్, పీఈటీ శివశంకర్, ఐఐటీ హెడ్ వై.ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీకాంత్‌కు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ అవార్డు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గడ్డిపల్లి మండలం యర్రకుంట గ్రామానికి చెందిన బచ్చు శ్రీకాంత్‌కు ఉస్మానియా యూనివర్శిటి డాక్టరేట్ అవార్డును ఇటీవల ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఇన్వెస్టిగేషన్ అన్ స్ట్రక్చరల్, మాగ్నెటిక్ అండ్, డైలెక్ట్రిక్ ప్రాపర్టీస్ ఆఫ్ వై ధ అండ్ డబ్ల్యూ టైప్ హెక్సాఫెరెట్స్ అనే అంశంపై ఉస్మానియా యూనివర్శిటి ప్రొఫెసర్ ఎం. శ్రీనాధ్‌రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధనను కొనసాగించి పరిశోధన గ్రంధాన్ని యూనివర్శిటికి సమర్పించారు. పరిశోధనను పరిశీలించిన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన డాక్టర్ వి.రాఘవేంద్ర



రెడ్డి, సైంటిస్ట్, రిటైర్డ్ ప్రొఫెసర్ యాదగిరి రెడ్డి, మహాత్మగాంధీ యూనివర్శిటి మాజీ విసి ప్రోఫెసర్ సిహెచ్ గోపాల్‌రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాంత్ తన ప్రాథమిక విద్యను స్థానికంగా చదివారు. కోదాడలోని నలంద కళాశాలలో ఇంటర్ పూర్తి, ఉన్నత విద్య కోసం హైద్రాబాద్‌లోని నిజాం కళాశాలలో 2016లో బిఎస్‌సి పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్శిటి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, 2018లో భౌతిక శాస్త్రంలో ఎంఎస్‌సి విద్య అభ్యసించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను తోటి స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మేనిఫెస్టోతో అభివృద్ధి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ధోతిగూడెం సర్పంచ్‌గా తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రత్యేక మేనిఫెస్టోతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తానని ఆ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ముద్దం సత్యం యాదవ్ ఓటర్లకు హామీ చేశారు. గురువారం అయిన ప్రచారంలో భాగంగా గ్రామానికి కావలసిన గ్రామ ప్రజలకు చేయవలసిన పనుల విషయంలో తన ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేశారు. గెలిపిస్తే తన గౌరవేతనాన్ని ప్రజలకి అంకితం చేస్తానని చెబుతూ తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు.

## ఓటుతో బుద్ధి చెప్పాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని ఉల్సాయిపాలెం, బాల్నెపల్లి, మొల్కచర్ల, బంగారికుంట తండా గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రజాసంక్షేమ పట్టని కాంగ్రెస్ నాయకులకు ఓట్ల అడిగే అర్హత లేదని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే బీఆర్‌ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ధనావత్ బాలాజీనాయక్, కుర్ర సేవియానాయక్, కొత్త మర్రెడ్డి, కుర్ర శ్రీనునాయక్, పెరుమాళ్ల శ్రీనివాస్, కనిగిరి శ్రీను, స్వామినాయక్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆఫ్ భూదాన్ పోచంపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భూదాన్ పోచంపల్లి నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నట్లు క్లబ్ కొత్తగా ఎన్నికైన నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ముస్కూరి నర్సింహస్వామి, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వేణు, కోశాధికారిగా కర్నాటి నర్సింహ, ఉపాధ్యక్షులుగా బండారు లక్ష్మయ్య, రామిడి యాదిరెడ్డి, సహాయ కార్యదర్శిగా దుద్యాల రామకృష్ణ, కోఆర్డినేటర్స్‌గా మంగళపల్లి రమేష్, రామిడి నరేందర్ రెడ్డి, గంజి బాలరాజు, రచ్చ భాస్కర్, కూరపాటి స్వామి, ఏలే హరిశంకర్, డాక్టర్ సీత భాస్కర్, డైరెక్టర్లుగా కేసారం బాల్ రెడ్డి, డాక్టర్ వనం మన్మోహన్, సంగెం నవీన్, కుడికాల రామనరసింహ, రామిడి వెంకట్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, బొద్దుల పాండు, సిద్ధ గొని రాజ మల్లేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్ అతి థులుగా దాచేపల్లి ప్రకాష్, కరుణాకర్, తిరందాస్ జగన్నాథ్‌లు పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్రగా గోవింద స్వాములు





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోవింద మాల దీక్షను స్వీకరించిన గోవింద స్వాములు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమై తిరుమలకు గురువారం పాదయాత్రగా శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి బయలుదేరారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు పాదయాత్రను ప్రారంభించి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం సూర్యాపేట నుండి పాదయాత్రగా భక్తులు వెళ్ళడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గోవింద మాల భక్తబృందం నిర్వాహకులు వారిని సూర్యాపేట పొలిమేర వరకు గోవింద నామస్మరణలు స్వామి వారి కీర్తనలు పాడుతూ సాగనంపారు. తిరుమలకు పాదయాత్రగా బయలుదేరిన వారు మట్టా రమేష్, ఆవుల యాదగిరి, బాత్క ఈశ్వర్ బయలుదేరారు.

## అన్నదానం మహాభాగ్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో తన పెళ్ళి రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలాధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారన్నారు. మా పెళ్ళి రోజు సందర్భంగా స్వాములకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.





## గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామ పంచాయితీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వల్లభాపురం సర్పంచ్ అభ్యర్థి బానోతు వెంకటినను ప్రజలంతా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కోరారు. గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, పిసిసి ఎస్‌సి సెల్ వైస్‌చైర్మన్, మాజీ జడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, పిసిసి అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ ధరావతం పద్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మొగదాల లక్ష్మ ణ్ గౌడ్, జీడిమెట్ల లక్ష్మ య్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంబద్ధ జిఒను ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు చెల్లించే టీఏ, డీఏ రెమ్యునరేషన్ విషయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు తీసుకొచ్చిన అసంబద్ధ జీవోన వెంటనే ఉపసంహరించుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద స్టేజ్ 2 ఉద్యోగులతో కలిసి మాట్లాడుతూ గత ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు రోజుకు రూ.200 చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. నిబంధనల ప్రకారం వారి వేతనాల ఆధారంగా రూ.1000తోపాటు టీఏ, డీఏలు కలిపి మొత్తం రూ.1500 ఇవ్వాలన్నారు. లేనట్లయితే ఉపాధ్యాయులు ఆందోళనకు దిగుతారని అన్నారు.

## బిసి బిడ్డకు మద్దతు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగిన బీసీ బిడ్డ పల్సర్ రమేష్‌కు మద్దతుగా గురువారం బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్ హాజరై బహిరంగంగా ఐక్యత ప్రకటించారు. మండల బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి తీసుకున్న మద్దతు నిర్ణయానికి రాష్ట్ర నాయకులు పూర్తి అనుకూలత తెలిపారు. సభలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ గతంలో సర్పంచ్‌కగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తిని ఊరి సమస్యలన్నింటినీ దగ్గరగా చూసిన వ్యక్తిగా బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ తరఫున పోటీ చేస్తున్న గ్రామ పంచాయతీ పద్నాలుగు మంది వార్డు సభ్యులు, మండల బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నాగారం గ్రామ సర్పంచ్‌గా గుంటకండ్ల రామచంద్రారెడ్డి గెలుపు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** తుంగతుర్తి నియోజక వర్గంలోని నాగారం మండల కేంద్రంలో గురువారం గ్రామ పంచాయితీకి జరిగిన ఎన్నికలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తండ్రి బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గుంటకండ్ల రామచంద్రారెడ్డి 135 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. స్థానిక సంస్థల తొలిపోరు ఎన్నికల్లో ఈయన గెలుపు ఓటముల పైనే జిల్లా ప్రజలందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. 94 ఏండ్ల వయస్సులో రామచంద్రారెడ్డి సర్పంచ్‌గా పోటీచేయడం సోషల్ మీడియాలో పెద్దఎత్తున ప్రచారం సాగింది. మొదట ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకయ్యేలా చేయాలని బిఆర్ఎస్ పట్టుబట్టినా స్థానిక అధికార కాంగ్రెస్ నాయకులు దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తన వర్గానికి చెందిన కన్నెబోయిన వెంకట బిక్షం యాదవ్‌ను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుపగా మాజీ మంత్రి, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి వర్గానికి చెందిన వారు చిప్పలపల్లి మధును పోటీలోకి దింపారు. దీంతో నాగారం పంచాయితీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఏర్పడింది. గ్రామంలో మొత్తం 2,448 ఓట్లు ఉండగా 2,133 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 10 వార్డులు 9 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా ఒక వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచాడు. కౌంటింగ్ ప్రారంభం నుండి రామచంద్రారెడ్డి, కన్నెబోయిన వెంకటబిక్షం యాదవ్ మధ్య గెలుపు ఓటములు దోబుచులాడగా చివరకు రామచంద్రారెడ్డిని విజయం వరించింది. బిఆర్ఎస్ నాయకులు రామచంద్రారెడ్డి గెలుపు నల్లేరుమీద నడకేనని భారీ మెజార్టీతో గెలుపొందుతాడని అంచనాలు వేసినా ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గం బలపర్చిన కన్నెబోయిన వెంకట బిక్షం యాదవ్ గట్టి పోటీనిచ్చారు.

# సాగర్‌లో జనావాసాల్లోకి కొండముచ్చులు



**ప్రజాపక్షం/నందికొండ:** ఒకవైపు కోతుల బెడతతో నందికొండ మున్సిపాలిటీ ప్రజలు సతమతమవుతూ ఉంటే మీకన్నా మేము ఏమి తక్కువ కాదు అని కోతులకు పోటీగా ఊళ్లోకి కొండముచ్చుల గుంపు వచ్చి చేరుతూ ఉండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అవి ఆకారంలో కోతుల కంటే భారీ శరీరంతో పెద్దగా ఉండటంతో వాటిని చూసి ప్రజలు భయపడుతున్నారు. గురువారం నందికొండ మున్సిపాలిటీ, హిల్ కాలనీలోకి ఒక కొండముచ్చుల గుంపు వచ్చి హల్‌చల్ చేసింది.తినడానికి అటవీ ప్రాంతంలో ఏమీ లేకపోవడంతో కొండముచ్చులు ఇలా జనావాసాల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒకవైపు స్థానికంగా కోతుల బెడద తీవ్రంగా ఉండడం,అవి ఇండ్లలోకి చొరబడి చేతికి అందిన వస్తువులను తీసుకువెళుతూఉండటం, దారిన వెళ్లే వాళ్ళని గాయపరచడం ఇలా వీటి ఆగడాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూఉంటే వాటికి పోటీగా కొండముచ్చులు వచ్చి చేరడం వాటి సంఖ్య రోజు రోజుకి పెరుగుతూ ఉండటం అవి ఏ విధంగా ప్రవర్తిస్తాయో అని పట్టణ ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

# ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు పోటాపోటిగా విజయాలు సాధించారు. నల్లగొండ మండలంలోని చందనపల్లి సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన పెద్ది లక్ష్మీ గోవర్ధన్,జి చెన్నారం గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపరిచిన సాంబయ్య గెలుపొందారు. వెలుగుపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పోతేపా క వినోద విజయం సాధించారు, అదేవిధంగా తిప్పర్తి మండలంలోని అంతయ్య గూడెం సర్పంచ్గా బిఆర్ఎస్ బలపరిచిన కన్నే బోయిన లక్ష్మయ్య, వెంకటాద్రి పాలెం సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన కొల్లు నాగయ్య, కాశి వారి గూడెం సర్పంచ్ గా బి.ఆర్.ఎస్ బలపరిచిన ఎస్కే కమల్ విజయం సాధించారు.అదేవిధంగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఎల్లమ్మ గూడెం సర్పంచ్ గా ఊట్కూరు వాణి సందీప్ రెడ్డి గెలుపొందారు.గడ్డి కొండారం సర్పంచ్‌గా చినపాక జ్యోతి శామ్‌లు విజయం సాధించారు.అదేవిధంగా కనగల్ మండలంలో 12 ఫలితాలు వెలువడగా అందులో 9 కాంగ్రెస్ విజయం సాధించగా మూడు బిఆర్ఎస్ విజయం సాధించింది.ఇంకా కొన్ని గ్రామాల్లో ఫలితాలు తేడాల్సి ఉండగా కొంత ఆలస్యంగా వెలువడే అవకాశాలు ఉన్నాయని పోలింగ్ ఇంచార్జ్ అధికారులు వెల్లడించారు. ఏది ఏమైనప్పటికీ మొదటి విడత జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా విజయాలు సాధించాయి.

## నాగమ్మ గెలుపు అభివృద్ధికి మలుపు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దళిత హక్కుల పోరాట సమితి బలపరిచిన వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అందుగుల నాగమ్మను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న అన్నారు. ఉంగరపు గుర్తుకు ఓటు వేయాలని గురువారం వివిధ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాగమ్మను గెలిపిస్తే గ్రామంలో తిష్ట వేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే వారిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సైదులు తదితరులు పాల్గొన్నారు.



## యువతను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమాజ మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చే యువతను ప్రజలు ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం రాత్రి మండలంలోని ఆలగడప గ్రామంలో సీపీఎం బల పరిచిన అభ్యర్థి ఆలేటి బిందు గెలుపు కోరుతూ గ్రామంలో భారీ ర్యాలి నిర్వ హించారు. ఎర్ర జెండా పక్షాన ఆలగడప గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకుంటున్నట్లు రంగారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/మునగాల:** ప్రజలు ఆదరించి నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి వీరంరెడ్డి రామసీతమ్మ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నన్ను గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలోని సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తానని, గుట్టపై ఉన్న లక్ష్మినర్సింహా స్వామి దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వీరంరెడ్డి శివారెడ్డి, రాజమోహన్‌రెడ్డి, బేతం ప్రభాకర్‌రెడ్డి, చింతకుంట్ల వీరారెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కుమ్మరికుంట్ల స్వామి ఉంగరము గుర్తు పై, నూనె గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమ్మ మద్దెపురం ఉంగరము గుర్తుపై, వంగాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పొన్నగాని మంగమ్మ కత్తెర గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

## భారీ మెజార్టీతో గోపాల్‌రెడ్డి గెలుపు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి కాసరబాద సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ గ్రామ పంచాయితీ పరిధిలో వెదిరెవారి గూడెం, జమునానగర్ ఆవాస గ్రామాలు ఉన్నాయి. గోపాల్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి బంటు సైదులుపై 1393 ఓట్ల మెజార్టీ సాధించారు. గ్రామ పంచాయితీ పరిధిలో మొత్తం 10 వార్డులు ఉండగా 10కి 10 కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందారు. గ్రామ పంచాయితీలో మొత్తం 2450 ఓట్లు ఉండగా 2203 ఓట్లు పోలయ్యాయి. కోతి గోపాల్‌రెడ్డి సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు.





## సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులు వీరే

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మొదటి విడత ఎన్నికల్లో భాగంగా మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయితీలు ఉండగా గురువారం జరిగిన ఎన్నికలు జరిగాయి. అధికారులు వెల్లడించిన ఫలితాలు ఇలా ఉన్నాయి. అర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా చిల్లంచర్ల విద్యాసాగర్ (కాంగ్రెస్), బొల్లంపల్లి గ్రామ సర్పంచ్‌గా అంకిరెడ్డి వీరాంజనేయులు (బిఆర్ఎస్), కోమటిపల్లి గ్రామ సర్పంచ్‌గా నున్న యాదగిరి (బిఆర్ఎస్), సూర్య నాయక్‌తండ గ్రామ సర్పంచ్‌గా లూనావత్ కృష్ణ (కాంగ్రెస్), ఉయ్యాలవాడ గ్రామ సర్పంచ్‌గా పాశం కరుణ భాస్కర్ రెడ్డి (కాంగ్రెస్), వెల్పుచర్ల గ్రామ సర్పంచ్‌గా చెరుకు వెంకటమ్మ (కాంగ్రెస్), నాణ్యతండ గ్రామ సర్పంచ్‌గా కేలోత్ కాంతమ్మ హరిలాల్ (బిఆర్ఎస్), కోడూరు గ్రామ సర్పంచ్‌గా వల్లపు అవిలమ్మ (కాంగ్రెస్), అడివెంల గ్రామ సర్పంచ్‌గా కలకోట్ల శైలేందర్ (బిఆర్ఎస్), లోయపల్లి గ్రామ సర్పంచ్‌గా వల్లపు గంగయ్య (బిఆర్ఎస్)లు గెలిపించినట్లు తెలిపారు.

## డాక్టర్ హన్యానాయక్‌కు కేంద్ర ప్రభుత్వ పురస్కారం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫెయిత్ బంజారా అనాధ ఆశ్రమం సేవలకు గాను అవార్డు ఫెయిత్ బంజారా అనాథశ్రమ నిర్వాహకుడు, సామాజికవేత్త, పాస్టర్ మండలంలోని దుబ్బతండాకు చెందిన ధీరావత్ హాన్యానాయక్‌కు కేంద్ర ప్రభుత్వం పురస్కారం అందించింది. అనాధాశ్రమం ద్వారా గత 25 ఏండ్లుగా ఆయన చేస్తున్న సేవలకు గాను భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన డీకే ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ అవార్డును అందచేసి విశిష్ట గుర్తింపును అందించింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నీతి అయోగ్‌తోపాటు ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, ఎంఎస్‌జేఈ మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు పొందిన డీకే ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సంస్థ, దేశంలో విద్య, వైద్య, సామాజిక రంగాల్లో విశిష్ట కృషి చేసిన వారికి ఈ అవార్డును అందిచేస్తుంది. డాక్టర్ హన్యానాయక్ గత 25 ఏండ్లుగా విద్య, సమాజసేవలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందచేసింది. స్పీడ్ పోస్ట్ ద్వారా తనకు పురస్కారాన్ని, గుర్తింపు పత్రాన్ని పంపించినట్లు హన్యానాయక్ తెలిపారు. సామాజిక సేవలో తనకు సహకారం అందిస్తున్న, అవార్డు పొందడంలో సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్‌తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దొండవారిగూడెం, తక్కెళ్లపాడుతండా, ఉట్లపల్లి, జంకుతండా, వెంకటాద్రిపాలెం, శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా, సామ్యగానితండా, టీక్యాతండా, సీత్యాతండా గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పేదల, రైతుల, మహిళల, యువత ప్రభుత్వమని వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని కావునా ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పార్టీ నుండి ఇద్దరిని సస్పెన్షన్

**ప్రజాపక్షం/వలిగొండ :** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్‌లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన దేశపోయిన బాలస్వామిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తూ నామినేషన్ దాఖలు చేశారు. కానీ వారికి వ్యతిరేకంగా గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్‌ను వ్యతిరేకంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతూ బాలస్వామికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించినందున కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిలబెట్టిన దేశపోయిన బాలస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈరోజు నుండి గుర్రం లక్ష్మారెడ్డికి నోముల మల్లేష్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలో పార్టీ ఆదేశానుసారం నిలబెట్టిన అభ్యర్థులకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ఏ ఒక్కరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పోలీసుల లాఠీచార్జ్

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ ఇరువర్గాల అభ్యర్థులు మెరుగు అనిత (కాంగ్రెస్), జంగిలి అనిత (బఆర్ ఎస్) సమాన ఓట్లను పొందా రు. దీనితో ఎన్నికల అధికారులు డ్రా సిస్టంను ప్రతి పాదించి డ్రా తీశారు. డ్రాలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని విజయం వరించింది. దీనితో జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటింగ్ హాల్ వద్ద అలజడి సృష్టించడంతో పోలీసులు రంగంలో దిగి లాఠీచార్జ్ చేశారు.

**నార్కట్ పల్లిలో ఫలితాలు**

స్థానిక సంస్థ ఎన్నికల్లో గురువారం పోలింగ్ నిర్వహించి అనంతరం నిర్వహించిన లెక్కింపులో విజయకేతనం ఎగురవేసిన వార్డ్ మెంబెర్లు. 1వ వార్డ్ మెంబెర్‌గా వడ్డగోని రామలింగం (బిజెపి),2వ వార్డ్ మెంబెర్‌గా పర్రెపాటి సైదులు (స్వతం),3వ వార్డ్ పాలకూరి బిక్షపమ్మ(బిజెపి),4వ వార్డ్ ఆమనగంటి పద్మ (కాంగ్రెస్ బలపర్చిన సిపిఎం), 5వ వార్డ్ మంద ఉమ (కాంగ్రెస్ బలపర్చిన సిపిఎం),6వ వార్డ్ బకరం జానీ (స్వతం),7వ వార్డ్ జిల్లా మహేష్ (కాంగ్రెస్),8వ వార్డ్ మేడబోయిన రాంబాబు (బిఆర్ఎస్)లు సాయంత్రం 7 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం ఫలితాలను అధికారులు విధులచేశారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నా రు. భువనగిరి మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం నాగిరెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డి s.no: 2 కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ గౌడ్, మాజీ పిఎస్పీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మదుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ పాల్గొన్నారు.

## సైనికుడిగా పనిచేస్తా

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సర్పంచ్‌గా గెలిపిస్తే శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధికి ప్రజల కోసం సైనికుడిగా పని చేస్తానని భీమనపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు ఓటర్లను అభ్యర్థించారు. ఇప్పటికీ గ్రామ ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని సర్పంచిగా అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేసి మరింత అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## చింతకానిలో విజేతలు వీరే

**ప్రజాపక్షం/చింతకాని :** తొలివిడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చింత కాని మండలం లో రాఘువా పురం సర్పంచ్ కాంపల్లి కోటమ్మ (సిపిఐ) , రేపల్లె వాడ మడిపల్లి అంబిక (కాం గ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికవ గా గురువారం జరిగిన 24 పంచాయతీల్లో బస్వాపురం ఆవుల నర్సింహారావు 8 ఓట్ల మెజార్టీ, నేరడ దూసరి నేతాజీ (సిపిఐ) 425 ఓట్ల మెజార్టీ, నాగిలిగొండ ఏపూరి పద్మ 34 ఓట్ల మెజార్టీ , అనంతసాగర్ జడ ప్రమీల (కాంగ్రెస్) 35 ఓట్ల మెజార్టీ , బొప్పారం షేక్ రహమతుల్లా (బారాస)72 ఓట్ల మెజార్టీ , గాంధీనగర్ కాలనీ ఓర్సు వీరభద్రం (కాంగ్రెస్) 374 ఓట్ల మెజార్టీ , జగన్నాధపురం తాళ్లూరి స్వప్న (కాంగ్రెస్) 94ఓట్ల మెజార్టీ , కొదుమూరు బయ్యా నాగరాణి (సిపిఎం) 133 ఓట్ల మెజార్టీ , కోమట్లగూడెం కొండూరి పరిశుద్ధరావు (బారాస) 370ఓట్ల మెజార్టీ , లచ్చగూడెం కొప్పుల రజిని( కాంగ్రెస్) 1292 ఓట్ల మెజార్టీ , మత్కేపల్లి కంచం ద్రౌపతి (కాంగ్రెస్)386 ఓట్ల మెజార్టీ , నాగిలిగొండ ఏపూరి పద్మ(సిపిఐ)34 ఓట్ల మెజార్టీ , నర్సింహాపురం లోయ ఉపేందర్ (కాంగ్రెస్) 100 ఓట్ల మెజార్టీ , పందిళ్లపల్లి వత్సవాయి పద్మ(సీపీఎం) 84 ఓట్ల మెజార్టీ , రైల్వేకాలనీ లేతాకుల నాగేంద్ర (సీపీఎం) 16 ఓట్ల మెజార్టీ , రామకృష్ణాపురం గాదె నాగలక్ష్మి (కాంగ్రెస్)ఓట్ల 298 మెజార్టీ , సీతంపేట ఆళ్ల మణి (కాంగ్రెస్) 292 ఓట్ల మెజార్టీ ,తిమ్మినేనిపాలెం లో బారాస అభ్యర్ది కొమ్ము ప్రభు (బారాస)133 ఓట్ల మెజార్టీ , తిరుమలాపురం (బారాస) అభ్యర్ది చాపలమడుగు వీరబాబు(బారాస) 6 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వందనంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల నాగేశ్వరరావు 49 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

## పటేల్‌కు పరాభావం

### స్వగ్రామం బాలెంలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి పట్టం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి పంచాయితీ ఎన్నికల్లో పరాభావం ఎదురైంది. గురువారం జరిగిన ఎన్నికల్లో తన స్వగ్రామమైన సూర్యాపేట మండలంలోని బాలెంలలో ఓటర్లు బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి పట్టం కట్టారు. బిఆర్ఎస్ అభ్యర్థి గాలి మమత నాగరాజు 147 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎస్‌సి రిజర్వుడ్ కాగా మామిడి రేణుక మల్లయ్య కాంగ్రెస్ బలపర్చి ఎన్నికల బరిలో నిలిపారు. గ్రామంలో మొత్తం 3021 మంది ఓటర్లు ఉండగా 2581 ఓట్లు పోలైయ్యాయి. మొత్తం 12 వార్డులు ఉండగా రెండు వార్డులు ఏకగ్రీవం కాగా ఏడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు, మూడు వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. అత్యధికంగా కాంగ్రెస్ బలపర్చిన వార్డు సభ్యులు గెలుపొందినా సర్పంచ్ అభ్యర్థి మామిడి రేణుక మల్లయ్య గెలవకపోవడం గమనార్హం. పోలైన ఓట్లను పరిశీలిస్తే భారీగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు స్పష్టమవుతుంది. ఈ ఎన్నికను పటేల్ రమేష్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా ఓటమి చెందడం సూర్యాపేట జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. దీనికి ప్రధాన కారణం సూర్యాపేట నియోజక వర్గంలో అధికార పార్టీలో ఉన్న వర్గ విభేధాలేనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రమేష్ రెడ్డి వర్గీయులు కూడా ఇదే చెబుతున్న పరిస్థితి.

## ముగిసిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రక్రియ గురువారంతో ముగిసింది. కాగా మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయితీలకు గాను కాంగ్రెస్ 6, రెబల్ కాంగ్రెస్ (మిత్రపక్షాలు) 1, బిఆర్ఎస్ 9, సిపిఐ(ఎం) 1 స్థానాలను కైవసం చేసుకున్నారు. మండలంలో గెలుపొందిన సర్పంచ్‌ల వివరాలు నూతనకల్ మహేశ్వరం మల్లికార్జున్ (బిఆర్ఎస్), ఎర్రపహాడ్ గాడుదుల లింగరాజు యాదవ్ (బిఆర్ఎస్), దిర్శనపల్లి పాండవుల లింగన్న (కాంగ్రెస్), పెదనెమిల సురకంటి లావణ్య మధు (బిఆర్ఎస్), బిక్కుమల్ల రామసహాయం మమత అనుపమ్ రెడ్డి (కాంగ్రెస్), మాచినపల్లి గుగులోతు కోటేష్ (బిఆర్ఎస్), లింగంపల్లి మాదాసు చిన్న వెంకన్న (బిఆర్ఎస్), మిర్యాల అనంతుల శ్రీనివాస్ (కాంగ్రెస్), చిల్పకుంట్ల అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య (సిపిఐ(ఎం)), వెంకేపల్లి ఇమ్మడి జయకుమార్ (కాంగ్రెస్), యడవల్లి జటంగి కృష్ణ (బిఆర్ఎస్), తాళ్ళసింగారం జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ (కాంగ్రెస్), టీక్యాతండ లావుడ్య జ్యోతి సుధాకర్ (స్వతంత్ర), బక్కహేమ్లా తండ గుగులోతు కృష్ణా నాయక్ (కాంగ్రెస్), సోమ్లాతండ గుగులోతు దీప శంకర్ (కాంగ్రెస్), అలుగునూరు కాస నరేందర్ (బిఆర్ఎస్), కొత్త తండ బానోతు శ్రీను (కాంగ్రెస్).

# సిపిఐ అభ్యర్థుల గెలుపుకై ముమ్మర ప్రచారం




**- ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించిన దండి**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని సిపిఐ బల పరిచిన అభ్యర్థులు,పలు పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గురువారం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మేరకు చింతపల్లి, ఆరెకోడు, ఆరెకోడుతండా, కస్నాతండా, గూడూరుపాడు, కామంచికల్, పడమటి తండా గ్రామాలలో అభ్యర్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. అలాగే నిర్వహించిన ప్రచార జాతాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ అభ్యర్థుల విజయానికై గూడూరుపాడులో ప్రసగించారు. కాగా ప్రచారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రజల ఆధారభిమానాలతో విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, కళాకారుడు సతీష్, సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించండి



**ఎమ్మెల్యే రాగమయి**

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధి అని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె గురువారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. ఈనెల 17వ తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఏరుగట్ల గ్రామంలో రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ పర్యటించి రోడ్డు షో నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భవన్నపాలెం, పార్థసారథి పురం, రామచంద్ర రావు బంజర్, వియం బంజర్, బయ్యన్నగూడెం, పాత కుప్పనగుంట్ల, కుప్పెనకుంట్ల, తుమ్మలపల్లి, ముత్తగూడెం గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యే రోడ్డు షో నిర్వహించి ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పంచాయతీ పోలింగ్‌కు భద్రత కట్టుదిట్టం




**- సిపి సునిల్‌దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత, పోలీస్ పహారానడుమ మొదటి విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ తెలిపారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రామ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తుతో పోలీసు డివిజనల్ స్థాయి అధికారులు పర్యవేక్షించారన్నారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు సమయంలో ఘర్షణలు జరగకుండా ముందస్తుగా పోలీసు పహారా ఉంచామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాల్లో సమస్యలు సృష్టించే వ్యక్తులను ఆరువేల మందిని గుర్తించి బైండవర్లు చేశామని సిపి పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి బందోబస్తులో ఉన్న పోలీసు అధికారులకు సూచనలు చేశామని తెలిపారు.

# దుమ్ముగూడెం మండలంలో సిపిఐ విజయకేతనం











**- పోటీ చేసిన నాలుగు స్థానాలు కైవసం**

**- ఉపసర్పంచ్‌లుగా రావులపల్లి రవి, అనిత,**

**ప్రజాపక్షం/దుమ్ముగూడెం :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ విజయకేతనం ఎగురవేసింది. మండలంలో మొత్తం నాలుగు గ్రామ పంచాయితీల్లో సిపిఐ పోటీలో నిలువగ ఆ నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. తూరుబాక సర్పంచ్‌గా అజ్మీర శైలజ, నర్సాపురం సర్పంచ్‌గా కుంజా కనకరత్నం, పెద్ద ఆర్లగూడెం సర్పంచ్‌గా పాయం వెంకటేశ్వర్లు, బి కొత్తగూడెం సర్పంచ్‌గా కుంజా ప్రమీల గెలుపొందారు. అదేవిధంగా నర్సాపురం ఉపసర్పంచ్‌గా రావులపల్లి రవికుమార్, కొత్త దంతెనం ఉప సర్పంచ్‌గా బొమ్మెడి అనితా దేవి, పెద్ద ఆర్లగూడెం ఉప సర్పంచ్‌గా తాటి నాగేశ్వరరావు, బి కొత్తగూడెం ఉప సర్పంచ్ కాటిబోయిన లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా పెద్ద ఆర్లగూడెంలో 10 వార్డులు ఉండగా సిపిఐకి మూడు ఏకగ్రీవం కాగా మరో మూడు స్థానాల్లో గెలుపొందింది. నర్సాపురంలో పది వార్డులకు గానూ ఆరు సిపిఐ ఖాతాలో చేరాయి. బి.కొత్తగూడెంలో 8 వార్డులకు గానూ ఐదు వార్డుల్లో తూరుబాకలో పది వార్డులకు గానూ సిపిఐ మూడు వార్డులు కైవసం చేసుకుంది. విజయం సాధించిన అభ్యర్థులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అభినందించారు.

# వైరా మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**-మండలంలో 90.67% పోలింగ్ నమోదు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలో 90.67% ఎన్నికల పోలింబగ్ పర్సంటేజ్ నమోదైంది. అత్యధికంగా కొష్టాల గ్రామంలో 94.88% నమోదు కాగా, అతి తక్కువగా సిరిపురం కెజిలో 87.63% పోలింగ్ నమోదైంది. 18 గ్రామపంచాయతీల్లో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. పోలీసులు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు అన్ని గ్రామాల్లో ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు మండల ప్రత్యేకాధికారి విజయచంద్ర, ఎంపిడిఓ బి.సురేంద్ర తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉదయం 7గంటల నుండి మొదలై 1గంట వరకు ముమ్మరంగా కొనసాగింది. కొన్ని గ్రామాల్లో 12గంటలకే ఓటింగ్ పూర్తయింది. ఉదయం 7గంటల నండి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మండలంలో 283 వార్డులకు, 25 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికలకు పిడి డిపిఓలు 547మంది, 34మంది ఆర్వోలు, 100 మంది పోలిస్ సిబ్బంది విధులు నిర్వహించారు. ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ముగియగానే అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో అధికారులు బ్యాలెట్ బాక్స్‌లకు సీలు వేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా స్థానిక ఎస్సై రమేష్ బందోబస్తు పర్యవేక్షించారు. వైరా ఎసిపి వసుంధరరర యాదవ్ ఎర్రుపాలెం జడ్పిఎస్ఎస్ స్కూల్ జరుగుతున్న ఓటింగ్ కేంద్రాన్ని ఎస్సై రమేష్, కార్యదర్శి ఏలేశ్వరరావుతో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం మండలంలో పోలింగ్ కేంద్రాలను ఎసిపి సందర్శించారు. రెండు గంటల తర్వాత ఎన్నికల అధికారులు అభ్యర్థుల కౌటింగ్ ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ముందుగా వార్డు సభ్యులు, అనంతరం సర్పంచ్ కౌటింగ్ చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తికాగానే గెలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ఓట్ల లెక్కింపు కేంద్రంలోఅధికారికంగా ధృవపత్రాలను అందచేశారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నికలను నిర్వహించారు.

# చింతకాని 91 శాతం పోలింగ్



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని మండలంలో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగగా మొత్తం 41707 ఓట్లకు గాను 37028 ఓట్లు పోలయి 91 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామల వారీగా చూస్తే అత్యదికంగా తిరుమలాపురం, వందనం గ్రామా ల్లో 96శాతం ఓట్లు పోలవ్వగా, మత్కేపల్లి, బస్వాపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో 95 శాతం , అత్యల్పంగా కోమట్లగూడెంలో 84 శాతం పోలింగ్ జరిగింది. స్వల్ప ఉద్రిక్తల నడుమ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల సరళిని రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కాళిచరణ్ ఐఏఎస్ జగన్నాధపురం, చింతకాని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నేరడ, ప్రొద్దుటూరు, కొదుమూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సీపీ సునిల్ దత్ పరిశీలించారు. కొదుమూరు పోలింగ్ తీరును అడిషినల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు.

# తిరుమలాయపాలెం మండలంలో వెయ్యిమంది బైండోవర్



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలంలో డిసెంబర్ 14న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు వెయ్యి మందిని బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. మండలంలోని 40గ్రామపంచాయతీల పరిధిలో ఎన్నికలు జరుగుతుండగా ఐదు గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికల జరుగగా హస్నాబాద్ గ్రామపంచాయతీ అక్కడ సర్పంచ్ అభ్యర్థి కొవ్వూరి పద్మ సింగిల్ నామినేషన్ రావడంతో వార్డు సభ్యులు పోటీల్లో ఉండగా అక్కడ కూడా ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ పోటీలో ఉన్న అభ్యర్థులు, వార్డు సభ్యులను బైండోవర్ చేయటంతో పాటు గత ఎన్నికల్లో పరోక్షంగా ప్రత్యక్షంగా పాల్గొని ఘర్షణలకు పాల్పడే వారిని బైండోవర్ చేశారు. దీంతో పాటు ఇసుక ట్రాక్టర్ల ఓనర్లు, రౌడీషీటర్లు మొత్తం వెయ్యిమందిని గుర్తించామని ఆయన తెలిపారు. మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ఎవరైనా ఘర్షణలకు పాల్పడి ఎన్నికలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు.

# అత్యధిక ఓట్లు వి.యం బంజర

**అతి స్వల్ప ఓట్లు చౌడవరం**

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. 33 పంచాయతీలలో 32 పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా రెండు పంచాయతీ ఏకగ్రీవం అయ్యాయి. 30 పంచాయతీలకు మూడో విడతలో 17 న ఎన్నికలు నిర్వహించనున్నారు. మండలంలో అత్యధిక ఓటర్లు వియం బంజర గ్రామపంచాయతీలో తమ ఓటుని వినియోగించుకోనున్నారు. వియం బంజర్లో అత్యధికంగా 3,163 ఓటర్లు, పెనుబల్లి 2,927, చింతగూడెం 2,656 ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా కే డబ్ల్యు చౌడారం పంచాయతీలో 493 ఓటర్లు ఉన్నారు. పార్థసారథి పురం పంచాయతీలు 619 ఓటర్లు, భవనపాలెం 712, కరాలపాడులో 728 ఓటర్లు ఉన్నారు. బరిలో నిలిచిన అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి తొలి సంతకం

### సర్పంచ్ అభ్యర్ధిని కాకర్ల రేవతి





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈ నెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి ఆశీస్సులు, సహకారంతో గంగారం గ్రామంలో తొలి సంతకాన్ని ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్‌ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కాకర్ల రేవతి. తాను గెలిచిన కొన్ని నెలలలోనే గంగారం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి మెరుగుపరుస్తానన్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తానని, గ్రామంలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూస్తానన్నారు. రాష్ట్రంలోనే గంగారం పంచాయతీని ఓ రోల్ మోడల్ గా తయారుచేసి, రాష్ట్ర మొత్తం గంగారం వైపు చూసేలా చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ గతంలో మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ దూసుకుపోతున్నారు సర్పంచ్ అభ్యర్థిని రేవతి. కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తానని అందులో మీరందరూ భాగస్వాములుగా ఉండాలని పిలుపునిస్తున్నారు. రేవతి ప్రచార కార్యక్రమంలో దాసరి మధుమోహన్ రెడ్డి, కోలగట్ల చెన్నారావు, మారేష్, కావేటి అప్పారావు, మహేష్, వూకే చలమారావు తదితరులున్నారు.

# గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యం

### సర్పంచ్ అభ్యర్థి పొన్నగంటి జోగారావు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈ నెల 17న పంచాయతీ ఎన్నికలలో కిష్టాపురం నుండి సత్తుపల్లి శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ సహకారంతో, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని తనకు గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యమని మరో ఎజెండా లేదని తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటర్లంతా ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానంటున్నాడు సర్పంచ్ అభ్యర్థి పొన్నగంటి జోగారావు. ప్రజలకు సేవ చేయంటలో ముందుంటాడని మొదటి నుండి జోగారావుకి గ్రామంలో మంచి పేరుంది. తన, మన బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించటమే కాకుండా లో ఓల్టేజ్ సమస్యతో బాధపడుతున్న రైతులు, ప్రజల కష్టాలను గుర్తించి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సబ్ స్టేషన్ నిర్మించేలా కృషి జరిపారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తానని, ఎమ్మెల్యే సహకారంతో తండా కాలనీలో నూతన బోరు మంజూరు చేయించి, పైప్ లైన్ వేయించి వారి నీటి కష్టాలు తీరుస్తానంటున్నాడు. తనను తన ప్యానెల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు జోగారావు. ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్న జోగారావు కిష్టాపురం గ్రామస్తుల నుండి ఘన స్వాగతం లభిస్తుంది.

# లోయలో పడ్డ యాసిడ్ లారీ

### - డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అర్ధరాత్రి వేళ హైడ్రోక్లోరిక్ యాసిడ్ లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి లోయలో పడటంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో లారీ క్యాబిన్‌లోనే డ్రైవర్ చిక్కుకుపోయాడు. సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ తర్వాత మృతి చెందాడు. కాకినాడ నుండి పాల్వంచ వైపు వెళ్తున్న హైడ్రోక్లోరిక్ యాసిడ్ లారీ అర్ధరాత్రి సమయంలో లారీ ములకలపల్లి సమీపంలోని పాములేరు వాగు బ్రిడ్జి వద్ద అదుపు తప్పి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాద తీవ్రతకు లారీ క్యాబిన్ నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి ఫైర్ సమాచారం అందించారు. లారీలో ప్రమాదకరమైన యాసిడ్ ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. సుమారు 8గంటల పాటు రెస్క్యూటీం శ్రమించి లారీని వెలికితీసే ప్రయత్నం చేసింది. రెస్క్యూ సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ, లారీ నుజ్జునుజ్జు కావడంతో డ్రైవర్‌ను ప్రాణాలతో కాపాడలేకపోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### -పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మధ్యనే సర్పంచ్ అభ్యర్థుల పోటాపోటీ
### -మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిల వైఫల్యం అంటూ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన
### -పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ కార్యకర్తల్లో పోసకని ఐక్యత





**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ వర్సెస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీలో ఉంటూ రాజకీయంగా పెద్ద చర్చనీయాంశమైన అంశంగా మార్చారు. పాలేరు నియోజకవర్గం ఎంఎల్ఏ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనేక అంశాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉక్కు క్రమ శిక్షణను నూరిపోస్తూ కాంగ్రెస్ పార్టీ ఐక్యత రాగం చెప్పుతున్నటికీ అటువంటివి ఏమి ఒక్కడ పని చేయవు అన్నట్లుగా వ్యవహరించిన పలువురు కాంగ్రెస్ నాయకుల తీరు అటు మంత్రికి ఇటు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు తీవ్రమైన ఆ ప్రతిష్టకు గురి చేస్తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వివరాల్లోకొస్తే కూసుమంచి మండలంలో గోరిలపాడు గ్రామ పంచాయితీ అభ్యర్థులుగా పాత కాంగ్రెస్ పార్టీలో ఎంతో కాలంగా మేము పనిచేశామని మాకే గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం ఉందని బానోతు లక్ష్మ నాయక్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా తాను డోర్ పోస్టర్లో ప్రతులు ప్రచురించుకొని ముఖ్యమంత్రి మంత్రుల ఫోటోలతో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుతో ప్రచారం చేస్తుండగా, మాజీ ఎంపీపీ బానోత్ సరస్వతీ శ్రీనివాస్ పేరుతో మరొకరు మేమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గోరీలపాడు గ్రామ పంచాయితీ అభ్యర్థిగా వీరు సైతం ముఖ్యమంత్రి మంత్రుల ఫోటోలతో కత్తెర గుర్తుకు ఓట్లు వేయాలని డోర్ పోస్టర్లు కరపత్రాలతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మంటూ తిరుగుతూ ప్రచారం చేసుకోవడం వీరి ఇరువురి చర్యలు గ్రామ ప్రజలు బిత్తరపోయే విధంగా ఉన్నది. ఈ క్రమంలో ఎవరో ఒకరు గెలిస్తే మిగతా వారు ఏమవుతారో చెప్పనక్కర్లేదు. ఇక బోడియాతండ గ్రామ పంచాయితీలో మరో రకమైన తీరు కనిపిస్తుంది. బోడియాతండా గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్ధిని నేను అని చెప్పుకుంటున్న బోడ వీరు కత్తెర గుర్తుపై పోటీ చేస్తూ తన డోర్ పోస్టర్లు కరపత్రాలపై ముఖ్యమంత్రి, మంత్రుల స్టిక్కర్లతో ఫోటోలతో గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటుండగా అదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెబెల్ పేరుతో బానోతు రవి బాబు ఉంగరం గుర్తుతో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి మంత్రుల బొమ్మలతో తాను గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా పోటీలో ఉన్నానని గెలిపించాలని ప్రచారం చేసుకోవడం ప్రజలను అయోమయానికి గురి చేస్తుంది. ఇంకా వీరే కాక లింగరాం తండ గ్రామ పంచాయితీలో అంతర్గతంగా ఇదే కుమ్ములాట కొనసాగటం కూడా అంతర్గత పోరుగా కూసుమంచి మండల రాజకీయాల్లో చర్చనీయాంశమైన అంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిలో వైఫల్యం వల్లనే ఈ రకమైన అంతర్గత పోరాటాలు పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ మధ్య వైరుద్యాలు సమన్వయ లోపాలు సరైన నాయకుడు కనిపించడంలేదని విమర్శలు ప్రజాస్వామ్యం అని తీవ్రంగా వినిపిస్తున్నప్పటికీ రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాల అనంతరం కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయిన అభ్యర్థుల భవితవ్యం ఏమవుతుందో అనే అంశంపై అది ఎటువైపు అయినా దారి తీయవచ్చు అని రాజకీయ పరిశీలకులకు భావిస్తున్నారు. కూసుమంచి మండలంలో ఇప్పటికే అనేక గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమను గెలిపించాలని హోరాహోరీ పోరులో తమ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు బిఆర్ఎస్, సిపిఎం, న్యూడెమోక్రసీ, బిజెపి పార్టీలతో పోరాడుతున్నారు. వీరి ఫలితాలు ఏ చూడడమే తప్ప నిర్భయంగా వడ్డెక్కేది ఏమి కనిపించడం లేదని పలు పార్టీల నాయకులు భావిస్తున్నారు.

# కొండాపురం కాంగ్రెస్ వైపే..

### - మంత్రి పొంగులేటి బలంతో ధీమాలో కాంగ్రెస్ శ్రేణులు
### - కలిసి వస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, పథకాలు
### - ప్రజల ఆదరణతో ముమ్మరంగా సాగుతున్న ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం జిల్లాకు కూత వేటుదూరంలోని ఖమ్మంరూరల్ మండలంలోని కొండాపురం గ్రా మం తెలీనివారుండరు. జిల్లా, రాష్ట్రం, ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులకు సైతం ఎంతో ఫేమస్ కూడా. కానీ ఇవన్ని నాణేనికి ఒక వైపు మాత్రమే నన్నది ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల వాదన. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని, అభివృద్ధి శూన్యం అం టున్నారు. అభివృద్ధి కాముకుడు మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో అభివృద్ధితో ఊరికి పేరు,ప్రఖ్యాతి తీసుకువస్తామంటున్నారు. ఇక హంగు, ఆర్భాటాలకు చెల్లు చీటి పెట్టి కొండాపురంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసేందుకు ప్రజలు సిద్ధమైనట్లు ధీమాను వ్యక్త పరుస్తున్నారు.

### మంత్రి బలంతో ముందుకు...

కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరావు, నాగండ్ల శ్రీను ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బలంతో కాంగ్రెస్ ఉత్సాహంగా ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, పథకాలు, సిసిరోడ్లతో ప్రజల్లో సానుకూలంగ ఉన్నరనే చెప్పాలి. అలాగే మంత్రి ఈ ప్రాంత అభివృద్ధిలో కృషి చేస్తానని చెప్పిన తరుణంలో ప్రజలు సైతం అభివృద్ధినే కోరుకుంటున్నారనిది సుస్పటమైంది. అధికారాలలో ఉండి సైతం పేదలకు అందని ద్రాక్షాల మారిన ఫ్లాట్ల సమస్య పరిష్కారం సానుకూలతను చూపిస్తుంది. పేదలకు రెండవ దఫాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, ప్రారంభానికి నోచుకోని నిర్మాణంలో నిలిచిన పనులకు సైతం మొక్షం కల్పిస్తానన్న మంత్రి అభయం ప్రజల యాదిలోకి వెళ్లడం మరో అడ్వాంటేజే.

### అశీర్వదించడి ఆదర్శంగా తీర్చిదిద్దుతా...

కొండాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటి చేస్తున్న నన్ను ఆశీర్వదిస్తే అన్ని రంగాలలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సిపిఐ, వైఎస్ఆర్‌సిపి, టిడిపి, జనసేన బలపరిచిన అభ్యర్థి దండ్యాల వాణిశ్రీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండటంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆశీస్సులు ఉండటంతో నిధులు తీసుకువచ్చి ఊరును అభివృద్ధి చేస్తానన్నారు. తన గెలుపు మాత్రమే మీదని అటు తర్వాత ప్రతి సమస్యను ఇంటికి వచ్చి పరిష్కారం చేసే బాధ్యత తనదేనన్నారు. అలాగే డ్రైయినేజీలు, సీసీరోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. రైతులకు ఇబ్బందులకు కలగకుండా పొలాలకు వెళ్లే లింక్‌రోడ్లను గ్రావెల్‌రోడ్డుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఇలా గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను తనకిచ్చే అవకాశంతో పరిష్కారం చేపించేలా పనితీరు ఉంటుందన్నారు. అంతేకాకుండా మూలకు పడ్డ వైకుంఠదామం, పారిశుద్ధ్యనిర్వహణశాల, పల్లె ప్రకృతివనాలను బాగు చేస్తానన్నారు. ఈ మేరకు ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

